# కాంగ్రెస్ పార్టీలో చేరిన రాకెట్ల వై.మధుసూదన్‌రెడ్డి

**- విజయవాడలో కండువాకప్పి ఆహ్వానించిన పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలరెడ్డి - ముందే చెప్పిన వార్త**




వై.మధుసూదన్‌రెడ్డికు కండువా కప్పుతున్న వై.ఎస్.షర్మిలరెడ్డి, పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన రాకెట్ల వై.మధుసూదన్‌రెడ్డి

**ఉరవకొండ, మార్చి 7 ప్రభాతవార్త**

ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామానికి చెందిన వై.మధుసూదన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. విజయవాడలోని సి.కె.కన్వెన్షన్ హాల్‌లో గురువారం ఉదయం జరిగిన కార్యక్రమంలో పార్టీ పెద్దల సమక్షంలో ఆయన పార్టీలో చేరగా ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలరెడ్డి పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ అయిన తరువాత గత కొంత కాలంగా స్తబ్ధుగా ఉన్న వై.మధుసూదన్‌రెడ్డి ఊహాగానాలకు తెర దించుతూ తన ముఖ్య అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వై.మధుసూదన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ఈనెల 3వ తేదీన 'కాంగ్రెస్ పార్టీలోకి రాకెట్ల వై.మధుసూదన్‌రెడ్డి..!' అన్న శీర్షికన 'వార్త'లో ప్రత్యేక కథనం వెలువడిన విషయం తెలిసిందే. త్వరలోనే ఉరవకొండలో ఆయన ఆధ్వర్యంలో ఒక సభ జరుగనున్నట్లు తెలుస్తుండగా ఆ సభకు ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలరెడ్డి, ఇతర ముఖ్య నేతలు హాజరవుతారని తెలియవచ్చింది.

**వైఎస్సార్ ఆశయాల సాధన కోసమే పార్టీలో చేరానన్న వై.మధుసూదన్‌రెడ్డి:**

దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఆశయ సాధన కోసమే తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు రాకెట్ల వై.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ప్రముఖ కమ్యూనిస్టు నేత రాకెట్ల నారాయణరెడ్డి తనయుడినైన తన రాజకీయ ప్రస్థానం 30 సంవత్సరాల క్రితం కమ్యూనిస్టు పార్టీ నుండి ప్రారంభమైందని విద్యార్థి ఉద్యమాల్లో పనిచేయడం జరిగిందన్నారు. 1996లో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరానని ఆయన మరణం తరువాత వైఎస్సార్ కుటుంబానికి అండగా ఉండాలని వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో ముందుకు వెళ్లానన్నారు. దాదాపు 10 సంవత్సరాల కాలంపాటు జగన్మోహన్‌రెడ్డితో అడుగులో అడుగేసి నడిచినప్పటికీ ఆయన సీయం అయిన తరువాత పార్టీలో జరుగుతున్న పరిణామాలు, పార్టీకోసం, రాజశేఖరరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి కోసం ఎవరైతే పనిచేశారో వారిపట్ల జరుగుతున్న నిరాధరణను చూసి పార్టీలో స్తబ్ధుగా ఉన్నానన్నారు. వైఎస్సార్ కుమార్తె షర్మిలమ్మ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టడంతో పార్టీకు పునర్జీవం వచ్చిందని షర్మిలమ్మ, రఘువీరారెడ్డిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని వివరించారు. పార్టీ, నాయకులు, కార్యకర్తల అండదండలు సదా ఉంటాయని ఆశిస్తున్నానని వై.మధుసూదన్‌రెడ్డి అన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన సిద్దేశ్వరాలయం

**- నేడు అఖండ భజన, పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం - 9న సాయంత్రం మహా రథోత్సవం, 10న లంకాదహనం**




పెద్ద ముష్టూరులోని 1,000 సంవత్సరాల క్రితంనాటి సిద్దేశ్వరస్వామి ఆలయం, జిల్లాలోనే అతిపెద్దదైన సిద్దేశ్వరస్వామి లింగం

**ఉరవకొండ, మార్చి 7 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పెద్దముష్టూరు గ్రామంలోగల 1,000 సంవత్సరాల క్రితం చాళుక్యుల కాలంలో నిర్మించినట్లు తెలుస్తున్న పురాతన సిద్దేశ్వరస్వామి వారి ఆలయం మూడు రోజులపాటు జరిగే మహాశివరాత్రి పర్వదిన ఉత్సవాలకు సర్వాంగ సుందర ంగా ముస్తాబైంది. స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం మాఘశుద్ధ బహుళ త్రయోదశి మహాశివరాత్రి 8 తేది శుక్రవారం నుండి ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ కార్యనిర్వహణ అంగదాల క్రిష్ణయ్య, గ్రామపెద్దలు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా అదే రోజు స్వామివారికి అభిషేకాలు, అఖండ భజన అనంతరం రాత్రి పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం జరుగుతుందన్నారు. 9న శనివారం సాయంత్రం 5 గంటలకు మహా రథోత్సవం, 10న ఆదివారం లంకాదహన కార్యక్రమాలు జరుగుతాయని వారు వివరించారు.

**ఆలయ ప్రాశస్త్యము, చరిత్ర :** స్థానికుల ద్వారా తెలుస్తున్న వివరాల మేరకు ఉరవకొండకు 7కిలో మీటర్ల దూరంలో ఉన్న పెద్దముష్టూరు గ్రామంలోని పురాతనమైన సిద్దేశ్వరస్వామి ఆలయాన్ని రాయల కాలంలో నిర్మించినట్లు తెలుస్తుండగా ఇటీవల పురావస్తుశాఖ అధికారులు పరిశోధనలు జరిపిన అనంతరం దేవాలయం దాదాపు 1,000 సంవత్సరాల క్రింత చాళుక్యుల హయాములో నిర్మించబడినట్లు నిర్మాణ శైలినిబట్టి తేల్చారు. ప్రధానముగా దేవాలయాన్ని గజాయము అనగా గజలక్ష్మి ఆలయమును నిర్మించారు. దేవాలయము ప్రధాన ద్వారములో గర్భగుడిపైన గజలక్ష్మి బొమ్మలు కనిసిస్తుంది. లక్ష్మి బొమ్మలకు ఇరువైపులా ఏనుగుల ప్రతిమలు కనబడుతాయి. దేవాలయ ప్రధాన ద్వారం ముందు తాబేళు, మొసలిపైన నిలబడిఉన్న దేవకన్యల ప్రతిమలు కనిపిస్తాయి. ఈ ప్రతిమలు చాళుక్యరాజులు నిర్మించిన దేవాలయములలో మాత్రమే అగుపిస్తుంటాయని చెబుతారు. ముఖద్వారం ఇరువైపులా నాలుగు ప్రభలపైన ఒక్కొక్క స్తంభముపై నాలుగు చొప్పున మొత్తము 16 సాలబంజికల ప్రతిమలు చూడవచ్చు. సాలబంజికలు అంటే రాత్రివేళ ఈ ప్రతిమలు జీవము పోసుకొని నృత్యము, గానము, భజనచేసి దైవాన్ని అనందపరుస్తాయని ఇతిహాసం ద్వారా తెలుస్తోందని పరిశీలకులు చెబుతారు. అయితే స్తంభాలు పరిశీలిస్తే ఇలాంటి స్తంభాలు హంపీ విఠలరాయ దేవాలయంలో ఉన్న సరిగమ స్తంభాలను పోలి కనబడుతుండటం విశేషం. దేవాలయం ప్రధాన మంటపము, గర్భగుడి ఈ రెండింటి మధ్య పైకప్పు భాగములో అష్టదళపద్మము కనిపిస్తుంది. ఇలాంటి అష్టదళపద్మాలు కలిగిన దేవాలయాలు రాష్ట్రంలో 8 ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడి గర్భగుడిలో శివలింగము చుట్టూ ప్రదక్షిణలు చేసుకొనే అవకాశము ఉండటం అష్టదళపద్మ ప్రతిమలు కల దేవాలయములలో మాత్రమే ఉంటుందని అంటున్నారు. దేవాలయ మంటపంలో నాలుగు ప్రధాన స్తాంభాలు కమనీయమైన శిల్పాకృతి గోచరిస్తుంది. ఒక స్తంభం భగీరత తపస్సు, రామచరిత్ర, ఇంకోక స్తంభముపై కృష్ణావతారాము లంకలో రావణుని ఎదుట ఆంజనేయుడు తోక సింహాసనముపై కూర్చోన్న ప్రతిమలు కనబడుతాయి. దేవాలయాన్ని శైవ భక్తులు నిర్మించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. వైష్ణవ భక్తులపై తమదే పైచేయి ఉండాలని శైవభక్తులు తలచి దేవాలయ ప్రధాన ద్వారం వద్ద విష్ణు-ధనస్సు ఏర్పాటు చేశారు. దేవాలయంలో ప్రవేశించాలంటే విష్ణు-ధనస్సుపై పాదం ఉంచి వెళ్లాల్సి ఉంటుంది. విష్ణు-ధనస్సుకు ఇరువైపులా శంకు, చక్రము గుర్తులు స్పష్టంగా అగుపిస్తాయి. దేవాలయము ప్రధాన ముఖద్వారముపై శివపార్వతుల వారి ప్రమధగణాల ప్రతిమలున్నాయి. దేవాలయ చరిత్ర విషయము కర్నాటక రాష్ట్రం చేళ్ళగురికి ఎర్రితాతస్వామి జీవిత చరిత్ర ప్రస్తావించబడి ఉండటం మరో విశేషం. ఎర్రితాతస్వాములవారు ఈ దేవాలయానికివచ్చి ఆలయము ముందు ఉన్న నందిను లేచిరా బసవన్న అని పిలువగా రాతి బసవన్న ప్రాణము పోసుకొని లేచివచ్చి ఆయన వెంట ఆలయము చుట్టూ తిరిగినట్లు చెబుతారు. ఇందుకు నిదర్శనమే దేవాలయము విమాన గోపురము పరిశీలిస్తే పలు ఆసక్తిగత విషయములు గోచరిస్తాయి. రాయలవారి కాలములో నిర్మించిన ఆలయాల్లో విమానగోపురములు చతురస్ర, దీర్ఘచతురస్రాకారములో ఉంచాయని చాళుక్యుల కాలములో మాత్రమే వృత్తాకారములో నిర్మించారని చెబుతారు. జిల్లాలోనే అతిపెద్దదైన 5.5 అడుగుల ఎత్తుగల శివలింగం ఈ ఆలయంలోనే భక్తులకు దర్శినమిస్తుంది. మార్చి, సెప్టెంబర్ నెలల చివరి వారాల్లో సూర్యకిరణాలు నేరుగా ఆలయంలోని లింగాన్ని తాకడం ఇక్కడ విశేషంగా చెప్పాలి.

# నేటి నుండి హేంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**అమరాపురం,మార్చి 7,ప్రభాతవార్త:**





సిద్దేశ్వర స్వామి దృశ్యం,ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్,దేవదాయ శాఖ ఈఓ నరసింహమూర్తి

మండలంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హేంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్,దేవాదాయ శాఖ ఈఓ నరసింహమూర్తిలు తెలిపారు.శివరాత్రి సందర్బంగా శుక్రవారం తెల్లవారుజాము నుండి స్వామి వారికి అభిషేకం,అర్చనలతో పాటు రుద్రాభిషేకం మరియు విశేష పూజలతో పాటు రాత్రికి భజన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు.ఈ బ్రహ్మోత్సవాలు నేటి నుండి 15వ తేది వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నేడు శివరాత్రి రుద్రభిశేకం,9న భాను పల్లకి ఉత్సవాలు,10న అగ్నిగుండం,11న సినిమానోత్సవం,12న చిన్న రథోత్సవం,13న బ్రహ్మరథోత్సవం,14న వసంతోత్సవం,15న శయనోత్సవ కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.అదేవిధంగా శ్రీ హేంజేరు సిద్దేశ్వర స్వామి అన్నదాసోహ కమిటీ అధ్వర్యంలో విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు న్యాయవాది అరవిందరెడ్డి,అశ్వర్థ నారాయణ,కుమార్ స్వామిలు తెలిపారు.

# ఘనంగా మహిళా దినోత్సవం

**గుత్తి, మార్చి 7 ప్రభాతవార్త**



వేషదారణలో విద్యార్థులు

మండలంలోని బేతాపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో గురువారం హెచ్ఎం మహాలక్ష్మి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వక్తలు మాట్లాడుతూ శ్రామిక దినోత్సవంగా గుర్తుంచుకుని బాలికలు అన్ని రంగాల్లో పురుషులకు ధీటుగా రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థినిలు తమ వేషదారణలతో ఆహుతులను అలరించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓబుళపతి, శివప్రసాద్, రామకృష్ణ, సుజాత, చంద్రకళ, నిరుపమ, తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో అన్నదానం

**గుత్తి, మార్చి 7 ప్రభాతవార్త**



ఆలయంలో అన్నదానం చేస్తున్న దృశ్యం

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గురువారం శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు గావించారు. వర్షాలు కురిసి ప్రజలకు తాగు, సాగునీరు సమృద్ధిగా అందాలని ఆమె ఆకాంక్షించారు. మహాశివరాత్రి పురస్కరించుకుని గుత్తి, గుత్తిఆర్ఎస్‌లోని అన్ని శివాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. కాగా శుక్రవారం రథోత్సవం జరగనుంది.

# గుమ్మనూరు జయరాంకు టికెట్ కేటాయించరాదని టిడిపి భారీ ర్యాలీ

**గుత్తి, మార్చి 7 ప్రభాతవార్త**



టిడిపి శ్రేణులు భారీ ర్యాలీ చేస్తున్న దృశ్యం

ఆలూరు చెత్త మంత్రి గుమ్మనూరు జయరాంకు గుంతకల్లు టికెట్ కేటాయించరాదని డిమాండ్ చేస్తూ గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్అండ్‌బి అతిథిగృహం నుండి ఎన్‌టిఆర్ సర్కిల్ మీదుగా రాజీవ్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. పేకాట మంత్రి వద్దు..జితేంద్రగౌడ్ ముద్దు అన్న నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యకర్తల మనోభావాలను విరుద్దంగా టికెట్ ఇస్తే ఖచ్చితంగా ఓడించి తీరుతామని పార్టీ శ్రేణులు హెచ్చరించాయి. కార్యకర్తలు వేలాదిగా తరలిరావడంతో పట్టణ రహదారులు కిక్కిరిసిపోయాయి. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ బద్రివలి, టౌన్‌బ్యాంకు చైర్మన్ అబ్దుల్‌జిలాన్, శ్రీనివాసచౌదరి, శ్రీకాంత్‌చౌదరి, దిల్‌కా శీనా, అగ్గిరాముడు, శ్రీనివాసులు, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ వ్యక్తిగత సిబ్బందిపై పోలీసు దాడులు కుట్రపూరితం

**- వైసిపి ఆటలు ఇక సాగవు - ధర్మవరం జనసేనాని ఆగ్రహం**

**ధర్మవరం టౌన్, మార్చి 7 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న చిలకం మధుసూధనరెడ్డి

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వ్యక్తిగత సిబ్బందితో పాటు కార్యాలయ ఉద్యోగులపై పోలీసులు చేసిన దాడులు కుట్రపూరితమని ధర్మవరం జనసేనాని చిలకం మధుసూధనరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రాత్రి జరిగిన ఈ దాడులను ఆయన గురువారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఖండించారు. ఎలాంటి ఫిర్యాదు లేనప్పటికీ సర్చ్ వారంట్ లేకుండా గోడలు దూకిన పోలీసులు దాడులు చేయడంపై అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తాడేపల్లి ప్యాలస్ నుండి వచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఈ దాడులు జరిగాయని ఆయన ఆరోపించారు. పథకం ప్రకారం జనసేన పార్టీలో పనిచేసే వారిని భయాందోళనలకు గురిచేయడమే లక్ష్యంగా దాడులు చేశారని ఆయన నిందించారు. మంగళగిరిలో జనసేన పార్టీ కార్యాలయ సమీపంలోని పవన్ కళ్యాణ్ వ్యక్తిగత సిబ్బంది ఉన్న నివాసంపై దాడులు నిర్వహించాల్సిన అవసరం ఏముందని ఆయన దుయ్యబట్టారు. ముందుగానే పోలీసులు తెచ్చిన గంజాయి పాకెట్లను అక్కడ ఉంచి కేసులు బనాయించాలన్న దురుద్దేశంతోనే ఈ దాడులు చేశారని ఆయన వాపోయారు. సిబ్బంది తెలివిగా వీడియో తీయడంతో పోలీసుల పన్నాగం పారలేదన్నారు. అధికారపార్టీకి తొత్తులైన స్థానిక మంగళగిరి పోలీసులపై కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిబ్బందితో పాటు వాచ్‌మెన్ భార్యను అప్రజాస్వామికమైన పదాలతో దూషించడం ఆక్షేపనీయమన్నారు. ఓటమి భయంతో జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షాలపై దాడులు చేయాలని హుకుం జారీ చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రతిపక్షాలను ప్రజాస్వామ్య పద్ధతిన ఎదుర్కోవాలే కాని పోలీసులను అడ్డుపెట్టుకుని కాదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం కూలిపోయేందుకు సమయం ఆసన్నం అయ్యిందని పోలీసులు మేలుకోవాలని ఆయన సూచించారు. జగన్ మాటలు విని ప్రతిపక్షాలపై చట్టవ్యతిరేక చర్యలు తీసుకుంటే తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని ఆయన హెచ్చరించారు. ఇక రెండు నెలల్లో ప్రజా ప్రభుత్వం రానుందని అప్పుడు అక్రమంగా దాడులు నిర్వహిస్తున్న అధికారులపై విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం, ఉద్యోగాల కల్పన శూన్యమని ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని ఆయన తెలిపారు. లాండ్, శాండ్, మైన్, వైన్, ఎర్రచందనం తరలింపుతో అక్రమ సంపాదనపైనే అధిక శ్రద్ద చూపుతున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల ముందు డిఎస్‌సిని ప్రకటించి నిరుద్యోగులను ఊరించారని ఆయన విమర్శించారు. వైసిపి ద్వారా రైతులకు ఒరిగిందేమీ లేదన్నారు. జగన్‌ను ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని ఆయన తెలిపారు.

# లక్ష్మినరసింహస్వామి నూతన రథం నిర్మాణానికి శ్రీకారం..!

**- ప్రత్యేక పూజలుచేసి పనులను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి - రూ.2.3 కోట్ల రూపాయల అంచనాలతో మొదలైన రథం నిర్మాణ పనులు**

**ఉరవకొండ, మార్చి 7 ప్రభాతవార్త**



నూతన రథం నిర్మాణానికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తదితరులు

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహ స్వామి నూతన రథం నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం మాఘమాసం ద్వాదశి గురువారం వైభవంగా జరిగిన కార్యక్రమానికి స్థానిక మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, అర్చకులు ఏ.ఎన్.ద్వారకనాథాచార్యులు, యం.బాలాజీచార్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నిర్మాణ పనులను ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ భక్తుల మనోభావాలతో ముడిపడివున్న నూతన రథం నిర్మాణం పకడ్బందీగా నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. నూతన రథం నిర్మాణం ప్రారంభం కావడంపట్ల భక్తుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ మాట్లాడుతూ శ్రీవారి నూతనరథాన్ని 2.3కోట్లరూపాయల అంచనాలతో నిర్మించనున్నామని ఇందులో దేవస్థానం నిధుల నుండి 1.31 కోట్ల రూపాయలు, భక్తుల విరాళాల ద్వారా 98.95 లక్షల రూపాయలను ఖర్చు చేయనున్నామన్నారు. రథం 37 అడుగుల ఎత్తు, 18 అడుగుల వెడల్పుతో ఆరు చక్రాలు కలిగి ఉంటుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యం.నరసింహులు, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, ఉరవకొండ సర్పంచ్ మీనుగ లలిత, ఆమిద్యాల సర్పంచ్ శ్రీరాములు, ఉప సర్పంచ్ వెంకటరెడ్డి, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ బి.తేజోనాథ్, పెన్నహోబిళం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, సుబ్రమణ్యస్వామి ఆలయం డైరెక్టర్ జి.కె.సుబ్బలక్ష్మి, వైసీపీ నాయకులు ఆమిద్యాల రాజేష్, యం.బసవరాజు, ముష్టూరు బాబు, జల్లిపల్లి సిద్దారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఉదయ్‌రెడ్డి, వెంకటేశులు, నాగప్ప, మల్లప్ప, నీలప్ప, రాకెట్ల రమేష్, ముష్టూరు ఎర్రిస్వామి, అర్జున్, కోనాపురం హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# సాయి 'సేవ'బాటలో విదేశీభక్తులు



పేదకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న విదేశీ భక్తురాలు.

**పుట్టపర్తి రూరల్ 07 ప్రభాతవార్త**

సత్యసాయి చూపిన సాయి 'సేవ' బాటలోనే విదేశాలకు చెందిన సాయి భక్తులు పుట్టపర్తి పరిసర ప్రాంతాలలో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం పోల్యాండ్ కు చెందిన క్రిస్టీనా అను విదేశీభక్తురాలు పుట్టపర్తి, కొత్తచెరువు మండలాల్లోని పలు ప్రాంతాలలో గుడిసెలలో నివాసం ఉండే నిరుపేదలకి పదిరకాలా నిత్యవసర వస్తువలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ సంవత్సరంలో రెండు సార్లు పుట్టపర్తికి వస్తుంటానని తెలిపింది.వచ్చిన ప్రతిసారి తనవంతు సాయంగా ఇలా నిరుపేదలకు సేవచేస్తుండటం పట్ల పలువురు ప్రశంసిస్తున్నారు.

# అధైర్యపడవద్దు..అండగా ఉంటాం -నారా భువనేశ్వరి

**గుత్తి, మార్చి 7 ప్రభాతవార్త**



చెక్కును అందచేస్తున్న నారా భువనేశ్వరి



బేతాపల్లిలో చెక్కు అందచేస్తున్న దృశ్యం

నాయకులు, కార్యకర్తలు అధైర్య పడవద్దని తేదేపా అండగా వుంటుందని మాజీ సిఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. గుత్తి మండలంలో గురువారం నిజం గెలవాలి అన్న పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మాపురం గ్రామంలో చంద్రబాబునాయుడు అరెస్ట్‌ను తట్టుకోలేక మృతి చెందిన ఆంజనేయులు కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. ఈ సందర్బంగా ఆమె బాధిత కుటుంబాలను ఓదార్చారు. మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా బేతాపల్లి గ్రామంలో మరణించిన జయమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. ఆమెచిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్బంగా బాధిత కుటుంబాలకు 3లక్షల రూపాయల చొప్పున చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని టిడిపి మరోదఫా అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యత గుర్తించి ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. తల్లినీ చెల్లిని చూడలేని జగన్ తెలుగుతల్లిని అమ్మేస్తారని ఆమె విమర్శించారు. ఈ సందర్బంగా ఆమెకు పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ జితేంద్రగౌడ్, జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శులు వెంకటశివుడుయాదవ్, పవన్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆమె కర్నూల్ పర్యటనకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ బద్రివలి, రాష్ట్ర కార్యదర్శులు అబ్దుల్‌జిలాన్, దిల్‌కా శీనా, కోనేటి గోవిందు, క్లస్టర్ ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌చౌదరి, మాజీ ఎంపిపి వీరేష్, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్లు శ్రీనివాసయాదవ్, ప్రభాకర్‌చౌదరి, బండారు ఆనంద్, మాజీ మున్సిపల్‌చైర్మన్ గౌస్‌పీరా, సర్పంచులు భరత్, శ్రీనివాసచౌదరి, ఎంపిటిసి ధనుంజయ, బోర్‌వెల్ నాగరాజు, సుధాకర్‌నాయుడు, అగ్గిరాముడు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలపై అవగాహన అవసరం -ఆర్డీఒ శ్రీనివాసులురెడ్డి

**గుంతకల్లు, మార్చి 7 ప్రభాతవార్త**



రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న ఆర్డీఒ శ్రీనివాసులురెడ్డి

ఎన్నికల నిబంధనలపై అవగాహన అవసరమని ఆర్డీఒ శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆర్డీఒ కార్యాలయంలో గురువారం నియోజకవర్గం పరిధిలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వచ్చిన వెంటనే ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందన్నారు. బరిలో నిలబడే అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అభ్యర్థులు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నామినేషన్లు వేయాలన్నారు. గుంతకల్లు నియోజకవర్గంలో 276 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తుది జాబితా ప్రకటించే రోజుకు 2,67,036 మంది ఓటర్లు వున్నారన్నారు. అసెంబ్లీ అభ్యర్థి 40 లక్షలు, పార్లమెంట్ అభ్యర్థి 95 లక్షలకు మించి ఖర్చు చేయరాదన్నారు. అలాగే 40 శాతం వికలాంగులైన వారు, 85 ఏళ్ల నిండిన వారు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు. అలాంటి వారు ఫారం-12 డిని పూర్తి చేసి సంబంధిత పోలింగ్ అధికారికి ఇవ్వాలని సూచించారు. అభ్యర్థులు కౌలింగ్ వద్ద ఏర్పాటు చేసుకునే ఏజెంట్లకు ఎలాంటి నేర చరిత్ర వుండరాదని ఆర్డీఒ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు, గుత్తి, పామిడి తహాశీల్దార్లు శేషఫణి, భారతి, చంద్రశేఖర్‌నాయక్, ఎన్నికల డిప్యూటి తహాశీల్దార్ ఆదినారాయణ, డిప్యూటి తహాశీల్దార్ రాము, తదితరులు పాల్గొన్నారు.

# "శంఖారావం" సభకు ముమ్మర ఏర్పాట్లు

**- భారీ జనసమీకరణలో నిమగ్నమైన పల్లె**

**కొత్తచెరువు, మార్చి 07, ప్రభాతవార్త**



శంఖారావం సభలో ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్న మాజీ మంత్రి పల్లె

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువతనేత నారాలోకేష్ "శంఖారావం" సభను విజయవంతం చేసేందుకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ముమ్మర ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొని సభా ప్రాంగణంలోనే తిష్ట వేసిన పల్లె సభను విజయవంతం చేసేందుకు శ్రమిస్తున్నారు. ముఖ్యంగా నారాలోకేష్ పర్యటించే ప్రాంతం వెంబడి పెద్ద ఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తూ నాయకులు, కార్యకర్తలో నూతన జోష్‌ను నింపుతున్నారు. సభాప్రాంగణం, వేదికను, నారాలోకేష్ శుక్రవారం రాత్రి బస చేయనున్న ప్రాంతాన్ని, కార్యకర్తలు, నాయకులతో చర్చాగోష్టి చేసే ప్రాంతంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం రాత్రే ధర్మవరం ప్రధాన రహదారిలోని సభా ప్రాంగణానికి నారా లోకేష్ రాగా, పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు పలువురు తెదేపా ముఖ్యనాయకులు పుట్టపర్తి నియోజకవర్గం ప్రవేశ ద్వారమైన బండ్లపల్లి వద్ద ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక కాన్వాయ్‌లో నారాలోకేష్ బస చేసే ప్రాంగణానికి చేరుకున్నారు. శుక్రవారం ఉదయం 08:00 గంటలకు నారా లోకేష్ కార్యకర్తలు, నాయకులు, బూత్ కన్వీనర్లతో భవిష్యత్ గ్యారెంటీ, సూపర్‌సిక్స్ పథకాలతో పాటు, వైకాపా ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్ళాలన్న విషయమై దిశ నిర్దేశ్యం చేయనున్నారు. ఈ సందర్బంగా తెదేపాలో ఉత్తమకార్యకర్తలుగా ఎంపికైన వారికి నారా లోకేష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించనున్నారు. గత రెండు మూడు రోజులుగా భారీ ఎత్తున జనసమీకరణలుచేసే రీతిలో పల్లె నిమగ్నమయ్యారు. సభకు హాజరయ్యే కార్యకర్తలు, నాయకులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా మంచినీటి వసతి, భోజన ఏర్పాట్లను పల్లె స్వయంగా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

07ATP07_07ATP07.qxd 07-03-2024 PM 11:00 Page 1



## కమ్యూనిటీహాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

**తాడిపత్రిఅర్బన్(పెద్దపప్పూరు), మార్చి 7 ప్రభాతవార్త**



కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

పెద్దపప్పూరు మండలంలోని అశ్వత్థంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీహాల్‌ను గురువారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రారంభించారు. దాదాపు 32 లక్షల తో ఈ కమ్యూనిటీహాల్‌ను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కత్తిరించి కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అశ్వత్థం ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసులరెడ్డి, మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నరమృగవాహనంపై శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

**తాడిపత్రిఅర్బన్, మార్చి 7 ప్రభాతవార్త**



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వర స్వామి గురువారం రాత్రి నరమృగ వాహనంపై దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందు స్వామి, రామకృష్ణశర్మలు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అనంతరం ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. అలాగే శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధర్‌శర్మలు ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి, నవగ్రహాలకు అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## పాలతలకొండకు తరలివెళ్లిన భక్తులు



శ్రీఅక్కమహాదేవతను ఊరేగిస్తున్న దృశ్యం

**యాడికి, మార్చి 7 ప్రభాతవార్త**

మండలంలోని రాయలచెరువు గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల భక్తులు శ్రీఅక్కమహాదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా స్థానిక శ్రీఅయ్యప్పస్వామి ఆలయం వద్ద వున్న పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దఎత్తున భక్తులు ప్రత్యేక వాహనాల్లో కడప జిల్లాలోని పొలతలకొండకు తరలివెళ్లారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పొలతలకొండలో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకోవడం జరుగుతుందన్నారు. బోయ రామాంజి ఆధ్వర్యంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## శ్రీసాయినాథునికి అభిషేకాలు



**యల్లనూరు, మార్చి 7 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల ఎదురుగా నూతనంగా నిర్మించిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘమాసం పురస్కరించుకుని ఉదయం బాబాకు అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్న హారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఆలయంలో కలశస్థాపన, గోపూజ



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

**పుట్లూరు, మార్చి 7 ప్రభాతవార్త**

మండలంలోని చింతకుంట గ్రామంలో వెలసిన శ్రీకాలభైరవస్వామి ఆలయం పునర్నిర్మాణం కార్యక్రమంలో భాగంగా గురువారం దేవాదాయశాఖ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణతో గణపతిపూజ, హోమం, గోపూజ, కలశస్థాపన, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అందరూ కలిసికట్టుగా గుడి నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారి లింగారెడ్డి, గ్రామస్తులు కులశేఖర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, భగతవ్, భైరవేశ్వర్‌రెడ్డి, కుళ్లాయిరెడ్డి, శివారెడ్డి, ప్రసాద్, ధన, అర్చకులు రామసుబ్బయ్య, ప్రకాష్ పాల్గొన్నారు.

## కారుణ్య నియామకం అందజేత



ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

**కదిరి, మార్చి 7 ప్రభాతవార్త**

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నైట్ వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకట రమణ అనారోగ్యంతో మృతి చెందారు. కారుణ్య నియామకం కింద వెంకటరమణ భార్య శారదకు పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా ఉద్యోగ నియామక పత్రాన్ని గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ నజిమున్నీసా సాధిక్, కమిషనర్ కిరణ్‌కుమార్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు మురళీ, కళ్యాణ్, ఓం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



ర్యాలీ నిర్వహిస్తున్న ఐసిడిఎస్ అధికారులు, అంగన్‌వాడి కార్యకర్తలు

**నల్లచెరువు, మార్చి 7, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయ అధికారి గంగరత్నమ్మ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యాలయం నుండి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి నినాదాలు తెలుపుతూ మహిళల యొక్క సామాజిక హక్కులపై నినాదాలు పలికారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ అధికారి గంగరత్నమ్మ మాట్లాడుతూ మహిళా దినోత్సవం పండుగ వాతావరణం లాగా జరుపుకున్నామనీ, సూపర్‌వైజర్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు కలిసి గాండ్లపెంట, తనకల్లు, నల్లచెరువు ఈ మూడు కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నామన్నారు. అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా మహిళలకు గౌరవం, గుర్తింపు ఇస్తుందని, మహిళలకు రాజకీయ, సామాజిక హక్కుల పోరాటంపై ఎందరో మహనీయులు పోరాడి హక్కులను సాధించారని, మహిళలకు రావాల్సిన అన్ని రంగాలలో హక్కులను సాధించుకున్నారు కాబట్టి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి నెలలో ప్రతి సంవత్సరం జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు అందరూ పాల్గొన్నారు.

## కెపాసిటికి మించి ప్రయాణీకులను తరలిస్తే కఠిన చర్యలు - సిఐ



ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న సిఐ

**యల్లనూరు, మార్చి 7 ప్రభాతవార్త**

మండలంలోని జీపు, ఆటో డ్రైవర్లు కెపాసిటికి మంచి ప్రయాణీకులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ సుబ్రమణ్యం హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రలంలోని పోలీసుస్టేషన్‌లోనడ్రైవర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కెపాసిటి ప్రకారం ప్రయాణీకులను తరలించాలని టాప్‌పై ఎక్కించడం వంటివి చేయరాదన్నారు. అధిక లోడుతో వెళ్లడం వల్ల ప్రమాదాలు జరిగే పరిస్థితి వుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా డ్రైవర్లకు వుండాలన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సంపత్, సిబ్బంది పాల్గొన్నారు.

## 12వవార్డులో పర్యటించిన సాయిప్రతాప్‌రెడ్డి



పథకాలను వివరిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, మార్చి 7 ప్రభాతవార్త**

పట్టణంలోని 12వవార్డులో గురువారం యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులోని ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ వారి యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లోనమరోమారు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



ప్రధానోపాధ్యాయురాలిని సత్కరిస్తున్న దృశ్యం

**కదిరి, మార్చి 7 ప్రభాతవార్త**

రూరల్ మండల పరిధిలోని బురుగుపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, ఉపాధ్యాయులు ప్రభ, సుధామాయిలను గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు వాటర్ బాటిల్స్ పంపిణీ



వాటర్ బాటిల్స్ వితరణ చేస్తున్న శ్రీరాములు

**తనకల్లు, మార్చి 7, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బాలసముద్రం గ్రామం వెలసియున్న జంబులింగేశ్వర ఆలయం రేపు జరగబోయే స్వామివారి అన్నదానం కార్యక్రమానికి వాటర్ బాటిల్స్‌ను కొట్టి శ్రీరాములు ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నటకా, చిత్తూరు నుండి కూడా భక్తులు భారీ ఎత్తున హాజరవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దారెడ్డి, రహంతుల్లా, బావా ఫక్రుద్దీన్, పూల శీన, అయూబ్, శ్రీరాములు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దుద్దుకుంట



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

**అమడగూరు, మార్చి 7 ప్రభాతవార్త**

మండలంలోని తుమ్మల గ్రామంలో 43.60 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని గురువారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం నూతనంగా నిర్మించిన సచివాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఆయన చిన్నారులకు అన్నప్రాసనతో పాటు అక్షరాభ్యాసాన్ని చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గజ్జల ప్రసాద్‌రెడ్డి, జెడ్‌పిటిసి కవిత శంకర్‌రెడ్డి, కన్వీనర్ సూరిరెడ్డి, తుమ్మల సర్పంచు లక్ష్మీనరసమ్మ, ఎంపిటిసి లక్ష్మీపతి, రెవెన్యూ అధికారులు, ఎంపిడిఒ కార్యాలయం అధికారులు, సచివాలయం సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సిపి పార్టీ కార్యాలయం ప్రారంభం



ప్రారంభోత్సవంలో పాల్గొన్న మండల వైసిపి నాయకులు

**తనకల్లు, మార్చి 7, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో గురువారం వైసిపి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్‌అహ్మద్ ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, కార్యకర్తల నడుమ నూతన వైసిపి పార్టీ కార్యాలయంను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా బైక్‌బాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రతి ఒక్కరు పార్టీ భేదాలు లేకుండా సైనికులుగా పనిచేసి కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్‌ను అసెంబ్లీకి పంపించాలని, ఎంపి అభ్యర్థి బోయ శాంతమ్మను పార్లమెంట్‌ను పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలో రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సానే జనార్ధన్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి దేశాయ్, వినోద్, సమరసింహారెడ్డి, అశోక్‌రెడ్డి, కొండా మల్లికార్జున, మాధవ్‌రెడ్డి, ముస్తఫా, భాస్కర్‌రెడ్డి, సూరి, మైనార్టీ నాయకులు షామీర్,మాఫిరా, రమేష్‌రెడ్డి, బయారెడ్డి పాల్గొన్నారు.

## విధ్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



విధ్యార్థినీలకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపిపి రమణారెడ్డి

**నల్లచెరువు, మార్చి 7, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఏపి మోడల్ స్కూల్ నందు గురువారం ప్రిన్సిపల్ రాణాప్రతాప్ నాయక్ 8వ తరగతి విధ్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రప్రభుత్వం విధ్యార్థులకు ట్యాబ్‌లు అమలు చేయడంతో ఈ పంపిణీ కార్యక్రమానికి ఎంపిపి రమణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విధ్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ది చేయాలని వాటిపై దృష్టి పెట్టి పేద విధ్యార్థుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాణ్యామైన విద్యాను అందిస్తూ నూతన టెక్నాలజీతో అందిస్తున్న ట్యాబ్‌లు విధ్యార్థులకు మెరుగైన విద్యను నేర్చుకోవడానికి విధ్యార్థులకు పంపిణీ చేశారు. విధ్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకొని మంచి మెరిట్ రావాలని స్కూల్‌కు మంచి పేరు తేవాలని, తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నారాయణస్వామి, సహకార సంఘం అధ్యక్షులు కుర్లి జయచంద్రారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మెన్ నాగభూషణ, డైరెక్టర్ ఆదిమూర్తి, స్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్ష సెంటర్‌ల మార్పుపై తల్లిదండ్రుల ఆవేదన

**నల్లచెరువు, మార్చి 7, ప్రభాతవార్త:**

మండలంలోని జెడ్పిహెచ్ స్కూల్, కస్తూర్భా పాఠశాల, తవళంమర్రి, ఉభిచెర్ల తదితర పాఠశాల నుంచి గతంలో జెడ్పిటిహెచ్ స్కూల్ మరియు కస్తూర్భా పాఠశాలలో పదవ తరగతి పరీక్ష సెంటర్ల ఏర్పాటు చేశారు. దీంతో తల్లిదండ్రులు వారి పిల్లలను ఆయా సెంటర్‌ల దగ్గరికి తీసుకొని వెళ్ళేవారు, అయితే ఈ ఏడాది నాలుగు ఉన్నత పాఠశాలలకు నల్లచెరువు జెడ్పి హైస్కూల్ 140 మంది, ఏపి మోడల్ స్కూల్ 92 మంది, కెజిబివి స్కూల్ 40 మంది, తవళంమర్రి 13మంది, ఉభిచెర్ల 8 మంది, మొత్తం 292 మంది విధ్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారు. అయితే సెంటర్‌లను ఒక్కసారిగా మార్చడంతో మండల కేంద్రం నుండి 3కిలోమీటరు దూరంలో ఉన్న మోడల్ పాఠశాలలో సెంటర్‌లు ఏర్పాటు చేయడంతో తల్లిదండ్రులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అక్కడికి పిల్లలు చేరుకోవడానికి ఎక్కువ సమయం పడుతుందని దీనిని దృష్టిలో ఉంచుకొని పదవ తరగతి పరీక్ష సెంటర్‌లను నల్లచెరువు జెడ్పిహెచ్ హైస్కూల్‌లో నిర్వహించాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు. సంబంధిత అధికారులు చిత్తశుద్దితో ఆలోచించి సెంటర్‌లను మండల కేంద్రంలోని పాఠశాలలో ఏర్పాటు చేయాలని విధ్యార్థుల తల్లిదండ్రులు అభ్యర్థిస్తున్నారు.

**- ఎంఈఓ వివరణ : -**



నల్లచెరువు జెడ్పిహెచ్ స్కూల్ నందు పై అధికారులు విధ్యార్థులకు పరీక్షలు రాసేందుకు స్కూల్ ఏర్పాట్లును పరిశీలించగా హైస్కూల్ నందు అనుకూలంగా బెంచ్‌లు, కుర్చీలు లేవని, అకామిడేషన్ లేదని, పబ్లిక్ అధికారులు మోడల్ స్కూల్‌లో అక్కడికి వెళ్ళి పిల్లలకు సౌకర్యంగా రాసేందుకు ఉందని, అక్కడ ఆమోదించడం జరిగిందని తెలిపారు. 2007 సంవత్సరం నుండి విధ్యార్థులకు పరీక్ష రాసేందుకు తమవంతు సొంత నిధులతో విద్యార్థులకు కుర్చీలు, బెంచీలు, ఏపి మోడల్ స్కూల్ నుండి ట్రాన్స్‌పోర్టులు భరిస్తూ పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు చేశామని, ప్రభుత్వం నుండి నిధులు లేనందున మేము సుమారుగా ఖర్చు వస్తుందని, విద్యార్థులకు ఏర్పాట్లు చేసేవారమని కానీ ఈ సంవత్సరం మాత్రం ఏపిమోడల్‌స్కూల్ నందు పరీక్ష రాయాలని, వచ్చే సంవత్సరానికి విధ్యార్థులకు అనుకూలంగా 330 కుర్చీలు,బెంచీలు ప్రపోజల్ పెట్టామనీ, నల్లచెరువు నందు పరీక్షలు రాసేందుకు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## ఇరవై ఏళ్లుగా మీకోసం పని చేస్తున్నా.. కందికుంటను గెలిపించాలి

**- ఇంటింటా ఎన్నికల ప్రచారంలో కందికుంట యశోధ దేవి**



ఎన్నికల ప్రచారంలో కందికుంట యశోధ దేవి

**కదిరి, మార్చి 7 ప్రభాతవార్త**

20 ఏళ్లుగా మీకోసం పనిచేస్తున్న కందికుంటట వెంకట ప్రసాద్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కందికుంట యశోధ దేవి ఓటర్లను కోరారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్‌ను గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడతారని ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రత్యేక పరిస్థితుల్లో వస్తున్న ఈ ఎన్నికల్లో నిరంతరం ప్రజల కోసం ఆలోచించే నాయకులు కదిరి ఎమ్మెల్యేగా గెలిపించాల్సిన అవసరం మనందరిపై ఉందని తెలిపారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసం నిరంతరం ఆలోచించి వారి అభ్యున్నతికి పాటుపడిన విషయాన్ని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేకమైన చొరవ కందికుంట వెంకట ప్రసాద్ తీసుకున్నారన్నారు. గత ఎన్నికల ముందు పెద్ద ఎత్తున హామీలు ఇచ్చిన వైకాపా అధికారం చేపట్టిన తర్వాత ఇచ్చిన హామీలను ఏ మాత్రం నిర్వర్తించనకపోగా మరోసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ఎట్టి పరిస్థితుల్లో వారి మాటలను నమ్మి మోసపోరాదన్నారు. ఈ ప్రాంతంపై కందికుంటకు ఎనలేని అభిమానం ఉందని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశ్శారన్నారు. రైతన్నలకు కష్ట కాలంలో అండగా నిలబడిన వ్యక్తి క ందికుంట అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి కొరత తీవ్రంగా ఉన్న సమయంలో సొంత నిధులను ఖర్చు చేసి బోర్లను తవ్వించారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చెర్లోపల్లి జలాశయానికి కృష్ణ జలాలను తరలించి కదిరి మున్సిపాలిటీకి నీరందించిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ఈ విషంలో ప్రత్యేక చొరవ తీసుకున్న కందికుంట చెరువులకు నీరందించడంతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. ఇంకా నియోజకవర్గంలో చెరువులకు నీరు అందించాల్సిన అవసరం ఉందని వైకాపా ప్రభుత్వం మాత్రం ఐదేళ్లలో తలుపుల, గాండ్లపెంట, ఎన్‌పి కుంట మండలాల్లోని చెరువులకు నీరందించలేకపోయిందన్నారు. టిడిపి అధికారం చేపట్టిన తర్వాత నియోజకవర్గంలోని మిగిలిన అన్ని చెరువులకు నీరందించే కార్యక్రమం కందికుంట వెంకట ప్రసాద్ తసీఉకుంటారన్నారు. వైకాపా సర్కార్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.టిడిపి పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల పథకాలను అధికారం చేపట్టిన తర్వాత తూచా తప్పకుండా అమలు పరుస్తారన్నారు. మహిళా సంక్షేమానికి పాటుపడిందే చంద్రబాబు అన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళల ఆర్థికాభఙవృద్ధికి తోడ్పాటు అందించారన్నారు. ఆడబిడ్డ నిధికింద 18 సంవత్సరాలు నిండిన వారికి నెలకు 1500 చొప్పున అందజేసే కార్యక్రమం చేపడుతారన్నారు. మహిళలకు 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేస్తారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో రుణమాఫీ, ఇన్‌పుట్ సబ్సిడి, ఇన్సురెన్స్, అన్నదాత, డ్రిప్ పరికరాలు అందజేసిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందని, వైకాపా ప్రభుత్వ హయాంలో మాత్రం రైతన్నలను దగా చేశారని ఆరోపించారు. ప్రతి యేటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉద్యోగ ఖాళీల భర్తీ చేయక జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. టిడిపి పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత చంద్రబాబునాయుడు తీసుకుంటారన్నారు. ఉద్యోగం వచ్చే వరకు నెల 3వేలు చొప్పున నిరుద్యోగ భృతి అందజేస్తారన్నారు. వైకాపా నిరంకుశ విధానాలను గమనించి చిత్తుచిత్తుగా ఓడించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ లేనిదే సృష్టి లేదు

**-ర్యాడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు**



కార్యక్రమంలో మాట్లాడుతున్న ర్యాడ్స్‌ఎఫ్.సీ.సీ కౌన్సిలర్ బాబాఫక్రుద్దీన్

**తలుపుల,మార్చి07,ప్రభాతవార్త:**

రూరల్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ సంస్థ ఆద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరక్టర్ లక్ష్మికుమారి,సీడీపీఓ రాధికా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీ లేనిదే సృష్టి లేదని తెలిపారు. అనంతరం ఎఫ్.సీ.సీ కౌన్సిలర్ బాబాఫకృద్దీన్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళఅ అభివృద్ధి,వారి యొక్క హక్కులు,కుటుంబంలో వారి పాత్ర చాలా ముఖ్యమైనవన్నారు. ఇంటికి ఇల్లాలే దీపమని,మహిళల అవశ్యకత గురించి తెలయచేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.సీ.సీ కౌన్సిలర్ బారతమ్మ, సూపర్‌వైజర్లు,అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయానికి మైక్ సెట్ వితరణ



ఆలయానికి మైక్‌సెట్‌ను వితరణ చేస్తున్న ఎంజి.రెడ్డి

**తనకల్లు, మార్చి 7, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బాలసముద్రం గ్రామం కొక్కంటి క్రాస్ నందు జంబులింగే శ్వర స్వామి ( శివాలయం) ఆలయానికి పారిశ్రామికవేత్త ఎంజిరెడ్డి రూ. 50 వేలు విలువ చేసే మైక్ సెట్ వితరణ చేయడం జరిగింది. ఎంజి రెడ్డి గతంలో కూడా ఆలయానికి రూ. 40వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకల్లు మండలం కానసానివారిపల్లిలో పుట్టి పెరిగి దేవుని దయతో ఉన్నత స్థాయికి ఎదిగాననీ అందువల్ల మండలంలో ఏ చిన్న కార్యక్రమానికైనా నా వంతు సహాయం అందిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్‌రెడ్డి, రహంతుల్లా, బావా ఫక్రుద్దీన్, పొలం సిద్దారెడ్డి, కొట్టి శ్రీరాములు, చంద్ర పాల్గొన్నారు.

